ప్రజాశక్తి

శుక్రవారం 27 జనవరి 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా అడుగులు

- సమర్థవంతంగా నవరత్నాల పథకాలు
- గణతంత్ర దినోత్సవంలో
- గుంటూరు, పల్నాడు జిల్లా కలెక్టర్లు

నరసరావుపేటలో జెండా వందనం చేస్తున్న కలెక్టర్, ఎస్పీ

గుంటూరులో జెండా వందనం చేస్తున్న కలెక్టర్, ఎస్పీ తదితరులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి, పల్నాడు జిల్లా

జిల్లా సుస్థిర అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నట్టు గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్లు ఎం.వేణుగోపాలరెడ్డి, ఎల్.శివశంకర్ చెప్పారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గుంటూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో, పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని జిల్లా క్రీడా ప్రాంగణంలో జాతీయ జెండాలను కలెక్టర్లు ఆవిష్కరించారు. అనంతరం పోలీసు బలగాలు, ఎన్‌సిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్ క్యాడెట్ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన ఉద్యోగులు, అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు సమానంగా అమలు చేస్తున్నట్టు తెలిపారు. జిల్లాకు చెందిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ఎన్నో త్యాగాలు, ఎనలేని సేవలు చేశారని గుర్తు చేసుకుంటూ వారికి ఈ సందర్భంగా నివాళి అర్పించారు. సిఎం జగన్ మోహన్‌రెడ్డి వినూత్నంగా ప్రవేశపెట్టిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో భాగంగా జిల్లాలో 262 గ్రామ సచివాలయాలు, 306 వార్డు సచివాలయములు ఏర్పాటు చేసి 543 సేవలు ఒకేచోట లభించేలా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో గత మూడున్నరేళ్లుగా ప్రభుత్వ శాఖల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, నవరత్న పథకాలలో సాధించిన ప్రగతిని వివరించారు. వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ద్వారా 15,220 మంది రైతులకు రూ.2.75 కోట్లను అందించామన్నారు. రైతు భరోసా, పిఎంకిసాన్ ద్వారా 1,19,631 మందికి రూ.51.61 లక్షల సొమ్ము పెట్టుబడి సాయంగా అందించామన్నారు. ఉద్యాన వనాల అభివృద్ధికి రూ.10.49 లక్షలతో ఆర్థిక సాయం అందచేసినట్టు తెలిపారు. జిల్లాలో ఏడు సంచార పశు వైద్య శాలల ద్వారా 7,533 పశువులకు చికిత్సలు అందించినట్టు తెలిపారు. 102 రైతు భరోసా కేంద్రాల ద్వారా 1119 మంది 2లో

గుంటూరులో ట్రాక్టర్ల ప్రదర్శన

రైతులకు మోడీ మోసం

- నష్టాల పాల్జేస్తున్న ప్రభుత్వాల విధానాలు
- వీటినే కొనసాగిస్తే ఢిల్లీ తరహాలో మరో రైతు ఉద్యమం
- రైతు పోరాటాలకు ప్రజలంతా కలిసి రావాలి
- కేంద్రం హామీలు అమలు చేసి మద్దతు ధర చట్టం తేవాలి
- రైతు, ప్రజా సంఘాల నాయకులు హెచ్చరిక
- గుంటూరు, నరసరావుపేటలో ట్రాక్టర్లు, వాహనాలతో ప్రదర్శన

నరసరావుపేటలో ట్రాక్టర్ల ప్రదర్శన

ప్రజాశక్తి - గుంటూరు, నరసరావుపేట

రైతు ఉద్యమం సందర్భంగా రైతులకు పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రధాని మోడీ విస్మరించి మోసం చేశారని, పైగా రైతులను నష్టాల పాల్జేసే విధానాలను అమలు చేస్తున్నారని అఖిల పక్ష రైతు సంఘాలు మండిపడ్డాయి. కేంద్రం రైతు వ్యతిరేక విధానాలు కొనసాగిస్తే మరో ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. రైతులు చేసే పోరాటాల్లో అన్ని రంగాల ప్రజలు మద్దతుగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. కేంద్రం ఇచ్చిన హామీల సాధనకు దేశ వ్యాప్త పిలుపులో భాగంగా జిల్లా కేంద్రాలైన గుంటూరు, నరసరావుపేటలో ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలతో గురువారం ప్రదర్శనలు చేశారు. గుంటూరులో జిటి రోడ్డులోని మస్తాన్‌దర్గా నుండి చుట్టుగుంట వరకూ ర్యాలీ నిర్వహించగా ర్యాలీకి కార్మిక, ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీల నాయకులు మద్దతు పలికారు. అనంతరం చుట్టుగుంట వద్ద రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ అధ్యక్షతన సభ నిర్వహించారు. నరసరావుపేటలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి మల్లమ్మ సెంటర్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ అనంతరం ఆర్‌డిఒ కార్యాలయం ఆవరణలో రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వై.గోపాలరావు అధ్యక్షతన సభ నిర్వహించారు. నరసరావుపేట సభలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అన్ని వస్తువులతోపాటు వ్యవసాయ ఉత్పత్తులనూ విదేశాల నుండి పెద్దఎత్తున దిగుమతి చేసుకుంటోందని, ఇది దేశీయ రైతులను తీవ్రంగా దెబ్బతీస్తోందని అన్నారు. 1.25 కోట్ల టన్నుల చక్కెరను దిగుమతి చేసుకోవడం ద్వారా ఇక్కడి చెరుకు రైతులకు ద్రోహం చేస్తోందని, ఆఫ్రికా దేశాల నుండి గోదుమలు, పప్పులను దిగుమతి చేసుకుంటూ దేశీయ రైతులను ముంచుతున్నారని చెప్పారు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ నుండి పాలను దిగుమతి చేసుకుంటూనే మరోవైపు దేశంలో పాడి పరిశ్రమపై ఆధారపడ్డ 9 కోట్ల కుటుంబాలు ప్రతిఏటా పొందుతున్న రూ.12 లక్షల కోట్ల ఆదాయంపై 5 నుండి 12 శాతం జీఎస్టీ వేయడం దుర్మార్గమని అన్నారు. కో-ఆపరేటివ్ సొసైటీల స్వాధీనంలో ఉన్న రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులను లాక్కోవాలని చూస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల విధానాలున్నాయని, ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల ధరలు రెండు మూడు రెట్లు పెంచారని మండిపడ్డారు. మరోవైపు మద్దతు ధరల్లేక రైతులు అప్పుల పాలవుతున్నారని, వరి సాగు గిట్టుబాటవ్వక, ధాన్యాన్ని కొనేవారు లేక వరి సాగుకు అనుకూలమైన 10-15 లక్షల ఎకరాల్లో పంటలు వేయలేదని తెలిపారు. వర్షాలకు అనేక జిల్లాల్లో పత్తి, మిర్చి, అపరాల పంటలు దెబ్బతిన్నాయని, బీమా కోసం సిఎంను, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిని సంప్రదించగా కొన్ని పంటలకు రాష్ట్ర ప్రభుత్వం, మరికొన్ని పంటలు కేంద్ర ప్రభుత్వం బీమా ఇస్తుందని చెప్పారని అన్నారు. ఐదు జిల్లాల్లో బీమాను కేంద్ర ప్రభుత్వం రిలయన్స్‌కు అప్పజెప్పిందని, వాటి కార్యాలయాలు ఎక్కడో కూడా తెలియడం లేదేని, రైతులు ఎవర్ని సంప్రదించాలని ప్రశ్నించారు. కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ స్వామినాథన్ కమిషనర్ సిఫార్సులు అమలు చేయాలని, మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. మోడీ మెడలు వంచాలంటే మళ్లీ మరో రైతు పోరాటం చేయాలన్నారు.

గుంటూరు సభలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయ పంపుసెట్‌లకు మీటర్ల బిగింపును ఆపాలని, విద్యుత్తు సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు 2లో

బ్యాంకులోనూ మోసం

- రెంటపాళ్ల యూనియన్ బ్యాంకులో ఖాతాదార్ల బంగారం మాయం
- రుణాలు తిరిగి చెల్లించినా తనఖా బంగారం ఇవ్వని అధికారులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



నకిలీ విత్తనాలు, మందులు, పంటలకు ధరల్లో తీవ్ర మోసానికి గురవుతున్న రైతులు చివరికి బ్యాంకులోనూ మోసపోయారు. వ్యవసాయ అవసరాల కోసం రైతులు తనఖా పెట్టిన బంగారాన్ని బ్యాంకు అధికారులే కాజేసిన ఘటన పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో చోటుచేసుకుంది.

వ్యయసాయ సీజన్ ప్రారంభంలో సాగు అవసరాలకు కోసం రెంటపాళ్లలోని యూనియన్ బ్యాంకులో పలు గ్రామాలకు చెందిన రైతులు తమ బంగారాన్ని తనఖా పెట్టి రుణాలు తీసుకున్నారు. మరికొంత మంది కుటుంబ, ఇతర అవసరాల కోసం తమ అభరణాలను కుదవ పెట్టి రుణాలు పొందారు. ఇటీవల పంటలు చేతికి రావడంతో రుణాలను తిరిగి చెల్లించి తమ బంగారాన్ని విడిపించుకునేందుకు బ్యాంకుకు వెళ్లారు. డబ్బును జమ చేసిన అనంతరం వారికి బంగారాన్ని ఇవ్వకుండా 2లో

యువతలో స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని రగిలించాలి

దండి మార్చ్ విగ్రహావిష్కరణలో ఆదిమూలపు, సజ్జల వార్త మెయిన్‌లో

ఐద్వా నాయకులు బూరుగ సరస్వతి కన్నుమూత

ప్రజాశక్తి - తాడేపల్లి

పట్టణానికి చెందిన ఐద్వా నాయకులు బూరుగ సరస్వతి (52) అనారోగ్యంతో గురువారం రాత్రి 10 గంటలకు మృతి చెందారు. సరస్వతి కొంతకాలంగా కేన్సర్‌తో బాధపడుతూ విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సరస్వతికి భర్త, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆమె భర్త బూరుగ వెంకటేశ్వరరావు సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శిగా ఉన్నారు. ఐద్వాలో ఆమె చురుగ్గా పని చేసిన సరస్వతి ఐద్వా కృష్ణ నగర్ గ్రామ అధ్యక్షులుగా, తాడేపల్లి పట్టణ అధ్యక్షులుగా ఉద్యమ అభివృద్ధికి కృషి చేశారు. మహిళా సమస్యలపై జరిగిన అనేక ఉద్యమాల్లో కీలక భూమిక పోషించారు. 2006-07లో రాష్ట్రంలో పెద్దఎత్తున జరిగిన భూపోరాటాల్లో భాగంగా కృష్ణనగర్‌లో పోరాటంలో ఆమె పాల్గొని ఎమ్మెల రామయ్య కాలనీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. 2001-06 వరకు కృష్ణనగర్ పంచాయతీ వార్డు సభ్యులుగా పని చేశారు. అదే సందర్భంలో గ్రామంలో ప్రజలందరికీ తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన పైలెట్ ప్రాజెక్టు స్కీమ్ సభ్యులుగానూ వ్యవహరించారు. సరస్వతి అంత్యక్రియలు శుక్రవారం నిర్వహిస్తామని, అంతిమ యాత్ర సాయంత్రం 4 గంటలకు కృష్ణనగర్‌లోని ప్రకాశ్‌నగర్ సెంటర్‌లోని వారి నివాసం నుండి ప్రారంభమవుతుందని కుటుంబీకులు తెలిపారు. సర్వస్వతి మృతికి సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు, తాడేపల్లి రూరల్ కార్యదర్శి డి.వెంకటరెడ్డి, నాయకులు డి.శ్రీనివాసకుమారి, కె.కరుణాకరరావు, వి.దుర్గారావు, ఎస్.ముత్యాలరావు, పి.గిరిజ, డి.విజయలక్ష్మీ, సుందరయ్య సాంస్కృతిక సేవా సమితి కన్వీనర్ జి.సుబ్బారెడ్డి సంతాపం తెలిపారు.

గుంటూరులో ప్రదర్శన

నరసరావుపేటలో ప్రదర్శన

రైతులకు మోడీ మోసం

(మొదటి పేజీ తరువాయి)

జొన్న శివశంకర్ మాట్లాడుతూ వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో రైతులు 385 రోజులు పోరాడిన నేపథ్యంలో ప్రధాని మోడీ చట్టాలను వెనక్కి తీసుకున్నారన్నారు. విద్యుత్తు సవరణ బిల్లును ఉపసంహరించుకుంటామని వాగ్దానం అమలు చేయలేదన్నారు. పోరాటంలో మరణించిన 750 మంది రైతులకు పరిహారం అందిస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. లఖీంపూర్ కేర్‌లో ముగ్గురు రైతులను, ఒక జర్నలిస్టును జీపుతో తొక్కించి దుర్మార్గంగా చంపిన కేంద్ర మంత్రి కుమారుడు శిక్షించబడకుండా ప్రభుత్వ అండతో బెయిల్‌పై తిరుగుతున్నాడని మండిపడ్డారు. రైతులుపై మోసిన సుమారు 50 వేలకుపైగా కేసులు, రాజద్రోహం కేసులు విరమించుకుంటామని హామీలు తుంగలో తొక్కారని విమర్శించారు. కేంద్రం ఇదే విధానాలు అవలంబిస్తే హర్యానా, పంజాబ్, యుపి మాదిరిగా అన్ని రాష్ట్రాల్లోనూ రైతులు పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని హెచ్చరించారు.

నరసరావుపేట ర్యాలీలో నాయకులు గద్దె చలమయ్య, కె.రామారావు, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, జి.బాలకృష్ణ, డి.శివకుమారి, గుంటూరు విజయ్‌కుమార్, జి.మల్లీశ్వరి, ఇ.మస్తాన్‌రెడ్డి, సిలార్ మసూద్, ఎస్.వెంకటేశ్వరరాజు, సురేష్ రాజా, ఇ.అప్పిరెడ్డి, మారుతి వరప్రసాద్, కె.రాంబాబు, వెంకట్ పాల్గొనగా తెలుగు రైతు నాయకులు టి.జనార్ధన్‌బాబు, యు.రాము, టి.ఆంజనేయులు మద్దతు తెలిపారు. గుంటూరు ర్యాలీలో వివిధ సంఘాల నాయకులు కొల్లి రంగారెడ్డి, ఉల్లిగడ్డల నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, కాలవ శ్రీధర్‌రావు, బైరగాని శ్రీనివాసరావు, ఈమని అప్పారావు, పిల్లి చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు. వివిధ కార్మిక, ప్రజా సంఘాల నాయకులు దండా లక్ష్మీనారాయణ, కోట మాల్యాద్రి, కోటయ్య, దేవా, ఆవాజ్ ఎం.ఎ.చిష్టీ, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ ర్యాలీలో పాల్గొని మద్దతు పలికారు. పల్నాడు జిల్లా దాచేపల్లి బంగ్లా సెంటర్ వద్ద రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలపగా నాయకులు నవజ్యోతి, రమణారెడ్డి, జె.వీరస్వామి, శ్రీనివాసరెడ్డి, కె.వెంకట్రావు, ఆంజనేయరాజు పాల్గొన్నారు.

దాచేపల్లిలో నిరసన

పద్మశ్రీ సచ్చిదానందశాస్త్రికి సత్కారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించిన జిల్లాకు చెందిన ప్రసిద్ధ హరికథకుడు కోట సచ్చిదానంద శాస్త్రి ని జిల్లా కలెక్టర్ ఎం

వేణుగోపాల్ రెడ్డి గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ తో కలసి అత్మీయ సత్కారం చేసి జ్ఞాపికను అందించారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

రైతుల నుంచి 8459 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్టు వివరించారు. జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు సాగునీటి నిమిత్తం 18.21 టిఎంసిల నీటిని కృష్ణాడెల్టా పశ్చిమ కాల్వలు, గుంటూరు ఛానల్‌కు విడుదల చేసినట్టు తెలిపారు. జిల్లాలో చిన్న నీటి పారుదల కింద 44 చెరవుల ద్వారా 2,442 ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని ఖరీఫ్ కాలంలో సరఫరా చేసినట్టు తెలిపారు. కాల్వలు, డ్రెయిన్ల మరమ్మతులకు 53 పనుల కోసం రూ.5.70 కోట్ల వరకు ఖర్చు చేశామన్నారు. 211 గ్రామాల్లో విలేజి హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న 41 మంది వైద్యులు, 132 మంది పారా మెడికల్ సిబ్బందిని నియమించినట్టు తెలిపారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా 3,255 జబ్బులకు రూ.431 కోట్లతో ఈ ఏడాది 1.79 లక్షల మందికి చికిత్సలు అందించినట్టు తెలిపారు. రూ.42 కోట్లతో 70,591 మందికి శస్త్రచికిత్స అనంతరం ఆర్థిక సాయం అందించినట్టు చెప్పారు. విద్యాశాఖ ద్వారా అమ్మఒడి పథకంలో 1, 64,607 మంది తల్లుల ఖాతాల్లో రూ.247 కోట్లు జమ అయ్యాయని తెలిపారు. జగనన్న విద్యాకానుక ద్వారా 7 వస్తువులతో 1,097 పాఠశాలల ద్వారా 1,13,521 మంది విద్యార్థులకు కానుకలు అందించామన్నారు. జిల్లాలో 2,56,551 మందికి సామాజిక పింఛన్లు ఇస్తున్నట్టు చెప్పారు. వేడుకలలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా, ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, నాల్గవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి రాంగోపాల్, జెసి రాజకుమారి, ఎమ్మెల్యేలు కిలారి వెంకట రోశయ్య, ఉండవల్లి శ్రీదేవి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని జిల్లా క్రీడా ప్రాంగణంలో వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాను కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ రవిశంకర్‌రెడ్డితో కలిసి పోలీస్, ఎన్‌సిసి కేడెట్ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. దేశ సమైక్యతకు చిహ్నంగా బెల్లూన్లు ఎగురవేశారు. అనంతరం జిల్లా అభివృద్ధి, అమలు చేస్తున్న పథకాలపై మాట్లాడారు. స్వాతంత్ర్యోద్యమంలో ప్రాణ త్యాగాలు చేసిన యోధుల కుటుంబాలను ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయులు, జెసి ఎ.శ్యామ్ ప్రసాద్, ఎఎస్‌పి బిందు మాధవ్ సత్కరించారు. విధుల్లో ప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను కలెక్టర్ ప్రదానం చేశారు. వివిధ శాఖలు తమ శకటాలను ప్రదర్శించగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించి అభినందించారు. వ్యవసాయ శాఖ శకటం ప్రథమ బహుమతి సాధించగా రెండో బహుమతిని విద్యా శాఖ, మూడో బహుమతిని గ్రామీణాభివృద్ధి శాఖ సాధించాయి. స్టాళ్లలోనూ వ్యవసాయ శాఖ ప్రథమ స్థానంలో నిలవగా రెండు, మూడు స్థానాల్లో గ్రామీణాభివీద్ధి శాఖ, నీటి యాజమాన్య సంస్థ నిలిచాయి. విద్యా పాఠశాలలు, కాలేజీల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అబ్బురపరిచాయి. నరసరావుపేట ట్రైనీటాట్స్ స్కూల్ విద్యార్థుల కూచిపూడి నత్యం, మాచర్ల కెజిబివి విద్యార్థుల ఫోక్ డ్యాన్స్, చిలకలూరిపేట ఎఎంజి హైస్కూల్, నరసరావుపేట సెయింట్ జోసఫ్ హైస్కూల్ విద్యార్థుల దేశభక్తి గేయాలకు నృత్యాలు, నాదెండ్ల కెజిబివి విద్యార్థుల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వీరికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందించారు.

నరసరావుపేటలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

బ్యాంకు'లోనూ' మోసం

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత రోజు రావాలని మేనేజర్ రాంబాబు నాయక్ చెప్పారు. మేనేజరే చెబుతున్నారనే నమ్మకం, ధీమాతో రైతులు వెనుదిరిగారు. మరుసటి రోజు వచ్చిన వారితో బంగారం డెలివరీ బుక్‌లో సంతకాలు చేయించుకున్న బ్యాంకు అధికారులు, సిబ్బంది తర్వాత రోజు రావాలని మళ్లీ చెప్పారు. అలా వెళ్లిన ప్రతిసారీ బంగారాన్ని ఇవ్వకుండా వాయిదా వేస్తుండడంతో మేనేజర్‌ను కొంతమంది నిలదీయగా 'బంగారం కనిపించటం లేదు' అనే మేనేజర్ సమాధానంతో ఖంగుతిన్నారు.

ఇది తెలిసిన బ్యాంకు ఉన్నాతాధికారులు రెంటపాళ్ల యూనియన్ బ్యాంకు బ్రాంచిలో రెండ్రోజుల కిందట తనిఖీలు చేపట్టి సుమారు 43 మంది రైతులకు సంబంధించిన రూ.కోటి బంగారం మాయమైనట్లు గుర్తించారు. మేనేజర్‌తోపాటు బ్రాంచి అసిస్టెంట్ మేనేజర్ రవికుమార్, అప్రైజర్ ఇమిడిశెట్టి సంపత్‌కుమార్ కలిసి ఈ మోసానికి పాల్పడినట్లు నిర్ధారణకు వచ్చారు. మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్‌ను బుధవారం సస్పెండ్ చేశారు.

అప్రైజర్ సంపత్ కుమార్ గతంలోనూ అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. ఓసారి అవకతవకలకు పాల్పడి అది బయట పడడంతో పెద్దమనుషుల సమక్షంలో రూ.20 లక్షలకు సెటిల్ చేసుకున్నారని, బ్యాంకుకు తాకట్టుకు వచ్చిన ఓ వడ్డాణాన్ని మాయం చేసి దాని స్థానంలో మరోకటి పెట్టగా బాధితులు నిలదీయడంతో వారి ఆభరణాన్ని వారికి ఇచ్చారని స్థానికులు చెబుతున్నారు.

తాజా ఘటనతో బ్యాంకు పరిధిలోని రెంటపాళ్ల, పాకాలపాడు, గోగులపాడు, పీసపాడు, కట్టమూరు, గోరంట్ల, డిడి పాలెం గ్రామాలకు చెందిన బంగారాన్ని తనఖా పెట్టిన వారు ఆందోళనకు గురవుతున్నారు. రెంటపాళ్లలో ముగ్గురు, కట్టమూరులో ఇద్దరు, పీసపాడులో ఇద్దరు ఖాతాదార్లకు రుణాలు చెల్లించాక కూడా బంగారు ఇవ్వలేదని తెలిసింది. తమ బంగారాన్ని తమకు ఇప్పించాలని బాధితులు కోరుతున్నారు. కొంతమంది రైతులు కంగారు పడుతూ అప్రైజర్‌ను సంప్రదించగా తనకేమీ తెలీదని, మొత్తం బ్యాంకు అధికారులదేనని అంటున్నారని రైతులు చెబుతున్నారు. దీనిపై పోలీసు కేసు ఇంకా నమోదు కాలేదు. మరోవైపు తాజా పరిస్థితుల నేపథ్యంలో బ్యాంకు వద్ద గురువారం రిపబ్లిక్ డే వేడుకలూ జరగక పోవడం గమనార్హం.

వాళ్ల డబ్బేమీ మాకు వద్దు..

మారిశెట్టి గోవిందరావు, రైతు, రెంటపాళ్ల.

ఐదు నెలల క్రితం 10 సవర్ల బంగారాన్ని యూనియన్ బ్యాంక్‌లో తాకట్టు పెట్టి రూ.2.30 లక్షల రుణం తీసుకున్నాను. పంట చేతికి రావడంతో గత డిసెంబర్‌లో కొంత, ఈనెల 5న మిగిలిన మొత్తాన్ని వడ్డీ సహా చెల్లించాను. అయినా బంగారం ఇవ్వకుండా రేపు, మాపు అంటూ తిప్పించుకుంటున్నారు. బ్యాంకు మేనేజర్‌ను నిలదీస్తే బంగారు మాయమైంది.. దానికి బదులుగా డబ్బులిస్తాం.. అని అన్నారు. వాళ్ల డబ్బేమీ మాకు వద్దు. మా బంగారాన్ని మాకు ఇవ్వాలి.

ఇవ్వకుండానే ఇచ్చినట్లు సంతకం

మక్కపాటి అంజలి, రెంటపాళ.

10 సవర్ల బంగారం తాకట్టు పెట్టి రూ.2.34 లక్షల లోను తీసుకున్నాం. వడ్డీతో కలిపి రూ.2.49 లక్షలను ఈనెల 24వ తేదీన చెల్లించాను. బంగారం కోసం మాత్రం తర్వాత రమ్మన్నారు. మరుసటి రోజు వెళ్తే బంగారాన్ని మాకు ఇచ్చినట్లు సంతకం చేయించుకుని వస్తువులు మాత్రం ఇవ్వలేదు. ఎందుకని అడిగితే.. కనిపించడం లేదు.. వెదికిస్తాం.. అని చెప్పారు.

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ ప్రతాప్‌కుమార్

అధికారుల నిర్లక్ష్యంతో
రూ.12 లక్షల ఆదాయానికి గండి

ప్రజాశక్తి-తెనాలి

అధికారుల నిర్లక్ష్యం కారణంగా పురపాలక సంఘానికి రూ.12 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు విజయవాడ ఏసిబి డిఎస్పీ టివివి ప్రతాప్ కుమార్ చెప్పారు. పట్టణ ప్రణాళికా విభాగంపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టేందుకు బుధవారం డిఎస్పీ నేతృత్వంలోని బృందం పురపాలక సంఘంలో తనిఖీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. బుధవారం అర్ధరాత్రి దాటేంతవరకూ ప్రణాళికా విభాగం కంప్యూటర్లలో నిక్షిప్తమైన సమాచారాన్ని, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. జరిగిన తనిఖీల్లో పలు వైఫల్యాలను గుర్తించినట్లు డిఎస్పీ చెప్పారు. ప్రణాళికా సంఘం నుంచి పొందిన అనుమతులకు, భవన నిర్మాణాలకు చాలా వ్యత్యాసం ఉందని, అధికారులు తనిఖీలు చేసి కూడా అపరాధ రుసుం విధించలేదని గుర్తించామన్నారు. అధికారుల అలసత్వం కారణంగా పురపాలక సంఘానికి రూ.12లక్షల మేర నష్టం వాటిల్లిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా గుర్తించిన ప్రతి అంశాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఆయనతో పాటు ఐదుగురు సిఐలు, ఎస్ఐ రెండు బృందాలుగా తనిఖీల్లో పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు

ప్రజాశక్తి-తెనాలి

కుటుంబ కలహాల నేపథ్యంలో వివాహిత ఒంటిపై డీజిల్ పోసుకుని ఆత్మహత్యా యత్నం చేసిన ఘటన రూరల్ గ్రామం కొలకలూరులో గురువారం జరిగింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ముత్తే గంగాభవానికి, అమె భర్త శ్రీనివాసరావుతో పాటు అతని కుటుంబ సభ్యులతో కొంత కాలంగా విభేదాలున్నాయి. ఈనేపథ్యంలో గురువారం ఉదయం కూడా భార్యా, భర్తల మధ్య వాదోపవాదాలు జరిగాయి. దీంతో ఒంటిపై డీజిల్ పోసుకుని నిప్పంటించుకుంది. గమనించిన స్థానికులు ఆమెను హుటాహుటిన తెనాలి వైద్యశాలకు తరలించారు.

ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ఆమెను గుంటూరుకు తరలించారు. భర్త శ్రీనివాసరావుకు అతని వదినతో వివాహేతర సంబంధం ఉందని, కాదని వారించనందుకు నిత్యం తనపై వేధింపులు కొనసాగుతున్నాయని, దానికి అత్తమామల సహకారం కూడా ఉందని బాధితురాలు వాపోయింది. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాల్వలో గుర్తుతెలియని మృతదేహం

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలోని పాటిబండ్ల పొలాల్లోని నరుకుల్లపాడు పంట కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని గురువారం గుర్తించారు. అతని వయసు సుమారు 30 నుండి 35 ఏళ్ల మధ్య ఉంటుంది. పాటిబండ్ల వీఆర్వో పొనుగుపాటి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు పెదకూరపాడు ఎస్సై కృష్ణారావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

మండలంలోని మామిళ్ళపల్లిలో ప్రభుత్వం మద్యం దుకాణం నుండి 96 మద్యం సీసాలను అక్రమంగా తరలిస్తుండగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధి కారులు బుధవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. ద్విచక్ర వాహనంపై మద్యం సీసాలను తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ గీతిక తెలిపారు. మద్యం దుకాణంలోని సూపర్ వైజర్‌ను అదుపులోకి తీసుకున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని యర్రబాలెం బండి వారి వీధికి చెందిన ఉయ్యాల బాబూరావు (40) అదృశ్య మయ్యాడు. చిన్నతనం నుంచి అతనికి మానసిక ఎదుగుదల లేదు. పెనుమాకకు చెందిన దండోరా కళాకారుడు మైఖెల్ వెంట బుధవారం అదే ప్రాంతంలోని తిరి గాడు. ఇది గమనించిన మైఖేల్, బాబూరావును పెనుమాక సెంటర్ లో ఆటోలో ఎక్కించి యర్రబాలెంలో దించాలని ఆటో డ్రైవర్ ను కోరాడు. అయితే, బాబురావు ఇంటికి చేరుకోలేదు. దీంతో, బాబురావు కుటుంబ సభ్యులు అతని ఆచూకీ కోసం గాలిస్తున్నారు.మంగళగిరి పరిసర ప్రాంతాల్లోనే ఉండవచ్చునని, ఆచూకీ తెలిసిన వారు 97055 25110 నంబరుకు సమాచారమివ్వాలని కుటుంబ సభ్యులు కోరారు.

ఆకట్టుకున్న ప్రభుత్వ శాఖల శకటాలు, స్టాళ్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పోలీసు పేరేడ్ గ్రౌండ్స్‌లో 74 గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. అభివద్ధి సంక్షేమంపై శకటాల ప్రదర్శన జిల్లా ప్రగతి, అభివద్ధి, ప్రజా సంక్షేమానికి అద్దం పట్టే విధంగా ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. జగనన్న కాలనీలలో ఇళ్ళ నిర్మాణం పై గృహనిర్మాణ శాఖ, చిరుధాన్యాల సాగు, వ్యవసాయ యంత్ర సేవా పథకంపై వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, డా. వైఎస్సార్ పశు ఆరోగ్య సేవా పథకం పై పశు సంవర్ధక శాఖ, ఉపాధి హామీ పథకం పనులపై జిల్లా నీటి యాజమాన్య సంస్థ, వైఎస్సార్ ఫించను కానుక, చేయూత, కళ్యాణమస్తు పథకాలపై జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ, కుటుంబ వైద్యుని విధానంపై వైద్య, ఆరోగ్యశాఖ, జగనన్న గోరు ముద్ద, ఎనిమిదవ తరగతి విద్యార్ధులకు ట్యాబ్ ల పంపిణీపై విద్యా శాఖ, సమగ్ర శిక్ష, మద్ధతు ధరకు ధాన్యం కొనుగోలు, ప్రజా సమస్యల పరిష్కార వేదికపై పౌర సరఫరాల శాఖ, అంగన్ వాడీ ప్రీ స్కూల్స్ పై మహిళాభివద్ధి,శిశు సంక్షేమశాఖ, గుంటూరు జీరో వేస్ట్ సిటీ, స్వచ్ఛ సర్వేక్షణ్ పై గుంటూరు నగరపాలక సంస్థ, జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాలపై జిల్లా పరిషత్ మరియు జిల్లా పంచాయితీ రాజ్ శాఖ, ఓటర్లకు అవగాహన కోసం 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం పై రెవెన్యూ శాఖ, గ్రామాల్లో ప్రభుత్వ భవనాల నిర్మాణం, జల్ జీవన్ మిషన్ పై పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ , గ్రామీణ నీటి సరఫరా శాఖ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖలలో అమలు జరుగతున్న పథకాలపై సంక్షేమ శాఖలు, రహదారి భద్రత నిబంధనలపై జిల్లా రవాణా శాఖ, అగ్నిప్రమాదాల నివారణ పై అగ్నిమాపక విభాగము, జిల్లాలో పారిశ్రామిక ప్రగతి పై పరిశ్రమలు మరియు కర్మాగారాలు శాఖ అలంకతం చేసిన శకటాలతో ప్రదర్శన నిర్వహించారు. శకటాల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టినా, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్, నాల్గవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి రాం గోపాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ బి.రాజ కుమారి, శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య, డా. ఉండవల్లి శ్రీదేవి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ తదితరులు పరిశీలించారు.

ఉత్సహంగా సాంస్కతిక ప్రదర్శనలు

జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్ధులతో ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను కీర్తిస్తూ కొనసాగాయి. సెయింట్ జోసఫ్స్ ఎయిడెడ్ హైస్కూల్, యాపిల్ హైస్కూల్, సెయింట్ ఇగ్నేషియస్ ఎయిడెడ్ గరల్స్ హైస్కూల్, శ్రీ వెంకటేశ్వర బాలకుటీర్, టాప్ కిడ్స్ స్కూల్, సెయింట్ లారల్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్, డా. కెఎల్పీ పబ్లిక్ స్కూల్ విద్యార్ధులు దేశభక్తి గీతాలకు నత్యాలు చేశారు. సాంస్కతిక ప్రదర్శనలో శ్రీ వెంకటేశ్వర బాలకుటీర్ కు మొదటి బహుమతి, సెయింట్ ఇగ్నేషియస్ విద్యార్ధులకు ద్వితీయ బహుమతి, సెయింట్ లారెన్స్ విద్యార్ధులకు తతీయ బహుమతి, యాపిల్ హైస్కూలు విద్యార్ధులకు నాల్గవ బహుమతి జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి అందించారు.

శకటాలకు బహుమతులు

శకటాల ప్రదర్శనలో జిల్లా ప్రజా పరిషత్, జిల్లా పంచాయితీ రాజ్ శాఖ శకటంకు మొదటి బహుమతి, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ మరియు ఏపీఎంఐపీ శకటంకు ద్వితీయ బహుమతి, జిల్లా రవాణా శాఖ శకటంకు మూడవ బహుమతి, జాతీయ ఓటర్ల దినోత్సవం పై రెవెన్యూ శాఖ శకటం కు ప్రత్యేక బహుమతిని జిల్లా కలెక్టరు అందించారు. ప్రభుత్వ శాఖలలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి, జిల్లా కలెక్టర్ మట్లీ వేణుగోపాల్ రెడ్డి ప్రశంసా పత్రాలు అందించారు. స్పెషల్ సమ్మరి రీవిజన్ 2023 ఓటర్ల జాబితా తయారీ విధులలో ప్రతిభ చూపిన ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, సూపర్వైజర్లకు , బీఎల్వోలకు జిల్లా కలెక్టర్ మెమోంటోలు, సర్టిఫికేట్లు అందించారు. అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి తదితరులు పరిశీలించారు.

మహిళలకు రుణాలు పంపిణీ

డీఆర్డీఏ, వైఎస్సార్ క్రాంతి పథం ద్వారా 17167 డ్వాక్రా సంఘ సభ్యులకు స్త్రీ నిధి ద్వారా రూ.67.98 కోట్ల చెక్కును జిల్లా కలెక్టరు లబ్దిదారులకు అందించారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఫిష్ ఆంధ్ర పథకం ద్వారా రాయితీతో మంజూరు చేసిన రూ.60.75 లక్షల విలువ కలిగిన ద్వి చక్ర వాహనాలు ముగ్గురు మత్స్యకారులకు, ఒకరికి ఆటో రిక్ష, నలుగురికి వ్యాన్ లను. విభిన్న ప్రతిభావంతుల శాఖ ద్వారా వికలాంగులకు మూడు చక్రాల ద్విచక్ర వాహనాలు, ల్యాప్ ట్యాప్ లు, సూక్ష్మనీటిపారుదల శాఖ మంజూరు చేసిన స్ప్రింకర్లు, స్ప్రేయర్లను లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. మార్కెట్ యార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

గోరంట్లలో అన్నదానం

ప్రజాశక్తి-గుంటూరు: గోరంట్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఏకోన విశంతి19వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ యర్రంశెట్టి వేణుగోపాల్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత త్రిబులెక్స్ సోప్స్ అధినేత మాణిక్యవేల్ , వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ , వేణుగోపాల్ ఆలయ కమిటీ సభ్యులతో కలసి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కార్యక్రమంలో మేయర్ కావటి మనోహర్ నాయుడు, కన్నా లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు సుబ్బారావు, వెంకటేశ్వర్లు, వాసు, శేఖర్ రెడ్డి, పాలపాటి సాయి, బేతంశెట్టి అన్న, ఏసులు, తాళ్ళ శ్రీనివాసరావు, సీఐ బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE MOTOR VEHICLE ACCIDENT TRIBUNAL CUM XXVI Addl CHIEF JUDGE CITY CIVIL COURT AT; HYDERABAD OP NO 39 OF 2020

BETWEEN;
V. Sujatha and others
...Petitioner.
AND
Bathula Guruvaiah and another
...Respondents

NOTICE

To
R1 A. Sudheer S/o. Krishna,
Aged: Major, Occ: Driver,
R/o. H.No.14-9-38, Netajinagar,
Nidubrolu, Ponuru, Guntur District – 522124. Andhra Pradesh State

Please take Notice that the above petitioner filed claim Petition against you and the respondent No 1, several times notices were issued to you through court and R.P but you have failed to receive the same, the case is posted on 08/02/2023. for your appearance on that day you have to appear is person or with your counsel at 10.30 A.M before the Honble court, Other wise case will be decided against you

(BY ORDER OF THIS HON’BLE COURT)
LR. PRAKASH
K. RANJITH KUMAR
ADVOCATES
H.No.10-244/15, Vasanthpuri Colony, Malkajgiri Secunderabad.
9866611022

IN THE COURT OF THE MOTOR VEHICLE ACCIDENT TRIBUNAL CUM X Addl CHIEF JUDGE CITY CIVIL COURT AT; HYDERABAD OP NO 69 OF 2019

BETWEEN;
Kullu Durga and others
...Petitioner.
AND
Bathula Guruvaiah and another
...Respondents

NOTICE

To
R1 Bathula Gurravaiah, S/o Jayaramulu
Age Major Occ; Driver R/o,
H. No 13-3-23, Macherla, Guntur,
Pin 522426.
R2 Venkateshwarlu Madam,
S/o, Nagarathnam, Age Major
Occ; Business, R/o, Kothaplli Village,
Macherla Mandal Guntur Dist.

Please take Notice that the above petitioner filed claim Petition against you and the respondent No 1&2, several times notices were issued to you through court and R.P but you have failed to receive the same, the case is posted on 13 / 02 /2023. for your appearance on that day you have to appear is person or with your counsel at 10.30 A.M before the Honble court, Other wise case will be decided against you

(BY ORDER OF THIS HON’BLE COURT)
LR. PRAKASH
K. RANJITH KUMAR
ADVOCATES
H.No.10-244/15, Vasanthpuri Colony, Malkajgiri Secunderabad.
9866611022

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు విజ్ఞాన కేంద్ర ప్రాంగణంలో జాతీయ జెండాను సీనియర్ సిటిజన్, రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవిం గ్ ఇన్‌స్ట్రక్టర్ ఈవూరి వెంకట రెడ్డి ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా కళాకారులు దేశభక్తి గీతాలను ఆలపించారు. విజ్ఞాన కేంద్రం కమిటీ కన్వీనర్ షేక్ మస్తాన్ వలి, సభ్యులు కామినేని రామారావు, బత్తుల వెంకటేష్, షేక్ అలీ, అడ్వకేట్ బి సలీం , ఆర్టీసీ యం.మస్తాన్ రావు , శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి డి.శివకుమారి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అనుముల లక్ష్మీశ్వరరెడ్డి, ఈదర హరిబాబు, జరపాల శ్రీను నాయక్, ధూపం సుభాష్ చంద్రబోస్, షేక్ సుభాని, షేక్ సిలార్, షేక్ జిలాని పాల్గొన్నారు. వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి టిడిపి కార్యా లయంలో డాక్టర్ చదలవాడ, ఆయా ప్రభుత్వ కార్యాల యాలలో ఆయా కార్యాలయాల అధికారులు ప్రభుత్వ ప్రయివేటు కళాశాలలు పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

ప్రజాశక్తి-అమరావతి : స్థానిక సిపిఎం కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు గుంటుపల్లి కోటేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగానికి కట్టుబడి నడవాలని, దేశభక్తి భావాలు పెంపొందించు కోవాలని అన్నారు. కుల,మతాలకు అతీతంగా భారతీయు లంతా ఒకటేనని, జీవనం సాగించాలని అన్నారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సభకు సిఐటియు కార్యదర్శి బి.సూరిబాబు అధ్యక్షత వహించారు. కెవిపిఎస్ మండల కార్యదర్శి ఎస్.రాజకుమార్, సిఐటియు అధ్యక్షులు ఎస్.కె రఫి, బిసి సంఘం నాయకులు టి.సుబ్బారావు, ఎస్ కె రఫి, కరీముల్లా, శ్రీనివాసరావు, నాగుల్ మీరా, నవీన్, సుబ్ర హ్మణ్యం, మురహరి పాల్గొన్నారు. పంచాయతి, మండల పరిషత్ కార్యాలయం, పాఠశాలల్లో, సచివాలయాల్లో, జూపూడి ప్రాథమికోన్నత పాఠశాలలో, మునుగోడు జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ జెండా ఎగురవేశారు. తహశీల్దారు విజయశ్రీ, ఎంపిడిఒ పి.మాధురి పాల్గొన్నారు. **దాచేపల్లి:** మండలంలోని తంగెడ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయుల సహకారంతో, యోజన విద్యార్థి సంఘాల వారు నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు బహువతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు మాట్లా డుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉం దని అన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం యువతపై ఉందన్నారు. ఆ దిశగా జరిగే పోరాటాలలో యువత తమ వంతు పాత్ర నిర్వహించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు నరేంద్ర కుమార్, గుంజి గోవిందు, మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

ప్రజాశక్తి-మాచర్ల

పట్టణంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి స్థానిక అంబేద్కర్ పార్క్‌లో నూత నంగా ఏర్పాటు చేసిన భారీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయులు అందరు గర్వపడేలా ప్రపంచం మనవైపు చూసేలా మనం ఒక రాజ్యాంగాన్ని రచించుకున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందేలా వ్రాసుకున్న రాజ్యాంగాన్ని అమలు చేసుకుంటున్నామన్నారు. పలు ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ఆయా కార్యక్రమాలలో పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి , మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వంరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్ తదితరులు పాల్గొన్నారు. **వినుకొండ:**

వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జెండా ఆవిష్కరిస్తున్న మెజిస్ట్రేట్ ఎ.తౌషీద్ హుస్సేన్

వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో మెజిస్ట్రేట్ ఎ.తౌషీద్ హుస్సేన్ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అరే సామ్రాజ్యం, కోశాధికారి రమణారెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసులు, న్యాయవాద గుమస్తాలు పాల్గొన్నారు. వినుకొండ మండలం పెదకంచెర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,వినుకొండ కుమ్మరి బజార్ లోని మార్కజ్ మసీద్ ఆవరణలో, వాసవి క్లబ్,వాసవి క్లబ్ వనితలో, నరసరావుపేట రోడ్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో, స్థానిక గీతాంజలి స్కూల్స్‌లో,స్థానిక వెన్నపూస కాలనీలోని గీతమ్స్ హైస్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఇటీవల జరిగిన పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థి నిలకు పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. అనంతరం గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థినిలకు 400 మందికి ఉచిత బస్ పాసులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు ఇమ్మడిశెట్టి వెంకటేష్, గౌరవాధ్యక్షులు అడ్డగిరి తారక్ సెక్రటరీ నిశాంత్ ట్రెజరర్ శ్రీహరి, పాఠశాల హెచ్ఎం నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **పెదకూరపాడు:** ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తన కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేశారు. తహశీల్దార్ క్షమారాణి, ఎండిఒ నరసింహారావు, ఎస్సై బిబి కృష్ణారావులు వేర్వేరుగా తమ కార్యాలయాల్లో, పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వీరాంజనేయరావు జాతీయ జెండాలను ఎగురవేశారు.స్థానిక సెంట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణల్లో అలరిం చారు. **బెల్లం కొండ :** మండల కేంద్రమైన తహశీల్దార్ కార్యాలయంలోనూ, బెల్లం కొండ పోలీస్ స్టేషన్‌లో, గ్రామ పంచాయతిలో, వివిధ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. **ముప్పాళ్ల:** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ భవానీ శంకర్, ఎంపిడిఒ పుట్టారెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ పట్టాభిరామయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో, గ్రామ పంచాయతీల వద్ద సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో, నార్నపాడు జిఎంఆర్ మెమోరియల్ పాఠశాలలో పాఠశాల డైరెక్టర్ జి.శివకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు. విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.**యడ్లపాడు:** మండల కేంద్రమైన యడ్లపాడులోని శాఖ గ్రంథాలయం వద్ద జెండాను సీని యర్ పాఠకులు

యడ్లపాడులో...

ఎం.రామారావు ఆవిష్కరిం చారు. శివ రామకృష్ణ, మల్లికార్జునరావు, పి.గంగయ్య చౌదరి, ఎం.సుబ్బారావు, కె.ఆదినారాయణ, కె.సామ్రాజ్యం, డి.సురేష్ పాల్గొన్నారు. **ఈపూరు:** మండల కేంద్రమైన ఈపూరు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్ విజయ జ్యోతి కుమారి, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఎ.ఉషా కిరణ్, పోలీస్‌స్టేషన్ లో ఎస్సై విప్పర్ల వెంకట్రావు, మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ నిరంజన్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆర్.గోవిందరాజులు, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ షేక్ రఫీ లు గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపిపి ఈదర రాధిక హాజరయ్యారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సర్పంచ్ పి.చెంచయ్య, సిఐటియు నాయకులు ఎం.దేవసహాయం,వైసిపి నాయకులు శాఖమూరి బుచ్చయ్య, వేజెండ్ల ఏడుకొండలు,కనపర్తి మహేష్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **సత్తెనపల్లి రూరల్:** మండలంలోని గ్రామ సచి వాలయాలు, పంచాయతి కార్యాల యాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల వద్ద త్రివర్ణ పతాకాలు ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కె.నగేష్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఓ జివి సత్యనారాయణ, రూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ ఆవుల బాలకృష్ణ, వ్యవసాయ కార్యాలయం వద్ద ఇన్‌ఛార్జి ఎడిఎ శ్రీధర్ రెడ్డి, రైల్వేస్టేషన్ వద్ద స్టేషన్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. **రొంపిచర్ల:** మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యా లయాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆటలుపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జి.అంకారావు, మండలపరిషత్ కార్యాలయంలో ఎండిఒ కె.మ్యాథ్యూబాబు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్.ఐ సురేష్‌బాబు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో వైద్యాధికారి డాక్టర్ స్వాతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు షేక్ మొహిద్దీన్ సాహెబ్, వి.రెడ్డిపాలెం ఎపి మోడల్ స్కూల్ అండ్ కాలేజీలో ప్రిన్సిపాల్ బి.రవినాయక్‌లు జెండాలు ఎగురవేశారు. **నాదెండ్ల:** తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎవి రమణ, ఎంపిడిఒ కార్యాలయం వద్ద షేక్ హుస్సేన్,నాదెండ్ల పోలీస్ స్టేషన్ వద్ద ఆవుల భాస్కర్, ఎంఈఓ కార్యాలయం వద్ద ఐ.ఆంజనేయులు, మండలంలోని శ్రీ కెల్లం పల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణపవరంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తాడిశెట్టి సత్యనారాయణ , మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు,ఎస్ఎంసి కమిటీ చైర్మన్ సూర శంకరరెడ్డి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. **విజయపురిసౌత్:** నాగార్జునసాగర్ లోని ఎపిఆర్‌జెసిలో ప్రిన్సిపాల్

సత్తెనపల్లిలో...

మాచర్లలోని అంబేద్కర్ పార్క్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన భారీ జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

చందు ఆంజనేయులు ఆధ్వర్యంలో, స్థానిక లాంచీ స్టేషన్ వద్ద మేనేజర్ భైరవ స్వామి, విజయపురి సౌత్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ అనిల్ కుమార్ రెడ్డి ,క్యాంప్ వన్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున శర్మ, నాగార్జునసాగర్ డ్యాం ఎస్పి ఎఫ్ ఆర్.ఐ భాస్కరరావు, పిటిజి ప్రిన్సిపాల్ శ్రీను నాయక్, ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. **సత్తెనపల్లి:** సత్తెనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణతంత్రవేడుకలు నిర్వహించారు. రాహుల్ గాంధీ తలపెట్టిన యాత్ర 3,500 కిలోమీటర్లు పూర్తిచేసుకుని



ఎపిఆర్‌జెసిలో...

ముగియనున్న సందర్భంగా ఎఐసిసి, పిసిసి పిలుపు మేరకు గురువారం సత్తెనపల్లిలో జోడోయాత్ర ప్రారంభించినట్లు నాయకలు తెలిపారు. మార్చి 26 వరకు జరుగుతుందని, అన్ని మండలాల్లో ఈ యాత్ర చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త చంద్రపాల్, పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజు పాల్ పిసిసి కార్యదర్శి మాదంశెట్టి వేదాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొత్త లక్ష్మయ్య, తుమ్మలగుంట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. సత్తెనపల్లిలో టిడిపి ఆధ్వర్యంలో మాజీ మునిసిపల్ చైర్మన్ వై.రామస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బత్తుల చంద్రశేఖర్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి వక్కంటి అజయ్, పొట్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

గుంటూరు ఏసి కళశాలలో ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్

తెనాలిలో జెండా ఆవిష్కరిస్తున్న సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ

వర్శిటీలో బహుమతులు ప్రధానం చేస్తున్న వీసి రాజశేఖర్

నీలినింగిలో మువ్వన్నెల జెండా రెపరెపలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అధ్యాపకులు విద్యార్థులకు తప్పనిసరిగా రాజ్యాంగాన్ని బోధించాలని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య ప్రసాద్ సూచించారు. గురువారం 74వ రిపబ్లిక్ డే సందర్భంగా ఏసీ కళాశాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. మాణిక్య వర ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులు రాజ్యాంగాన్ని అధ్యయనం చేయడం ద్వారా దేశభక్తి అలవాటు పడుతుందన్నారు. ఎన్.సి.సి. క్యాడేట్ల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఏసీ కాలేజీ ప్రిన్సిపాల్ మోజెస్, వైస్ ప్రిన్సిపాల్ జోసఫ్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడోత్సవాలు ప్రారంభం

పాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం వేడుకలు క్రీడోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేజర్ జనరల్ రమేష్ బాబు పతాకావిష్కరణ చేశారు. విశిష్ట అతిథులుగా రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజీ, పాఠశాల కమిటీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావు ఎన్‌సిసి చారిటీ, ఫెయిత్, పీస్, హెూప్ హౌస్ విద్యార్థుల కవాతు వందనం స్వీకరించి క్రీడోత్సవాలను బెలూన్స్ ఎగరవేసి తరువాత సంగీత వాయిద్య నృత్య ప్రదర్శనలు, రిలే, రన్నింగ్ రేస్, కబడ్డీ, కోకో, వాలీబాల్ మొదలైన ఆటల పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతుల ప్రధానం, ఫ్లాష్ మాబ్, ఎన్సిసి విద్యార్థులచే పిరమిడ్ల ప్రదర్శన చేశారు. **ఎఎన్‌యు:**ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వర్సిటీ ఉన్నతాధికారులు, అధ్యాపకులు, విద్యార్థుల మధ్య గురువారం ఘనంగా జరిగాయి. విసి పి రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. రెక్టార్ పి వరప్రసాద్ మూర్తి రిజిస్ట్రార్ బి కరుణ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పి సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు. **తెనాలి:**గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పార్టీ కార్యాలయాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. మువ్వన్నెల జండా వాడవాడలా రెపరెపలాడింది. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ జాతీయ జండా ఆవిష్కరించారు. వివిద రంగాల్లో సేవలందించిన డాక్టర్ డి.శారత, కుర్రా శ్రీనివాసరావు తదితరులను ప్రశంసాపత్రంతో సత్కరించారు. అలాగే స్థానిక కోర్టు భవనాల ప్రారంగణంలో 11వ అదనపు జిల్లా జడ్జి జి.మాలతి జాతీయ జండా అవిష్కరించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయదేవత విగ్రహం వద్ద నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వేణుగోపాలరావు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ ఎం.జస్వంతరావు అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని జండా ఆవిష్కరించారు. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసిన శానిటరి ఇన్‌స్పెక్టర్ ఎ.రామచంద్రరావు పలువురు సచివాలయ సిబ్బందికి ప్రశంసాపత్రాలను ఎమ్మెల్యే అందించారు. స్థానిక కొత్తపేటలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు టి.హరిప్రసాద్, మహ్మద్ ఖుద్దూస్, జె.మహేష్, కె.ఏడుకొండలు, పి.రమ్య, కె.కనకరాంబాబు పాల్గొన్నారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని చంద్రకళ పిజి కళాశాల్లో పొట్టి శ్రీరాములు ఎడ్యుకేషనల్ ట్రస్టు అధ్యక్షులు నంబూరు వెంకటకృష్ణమూర్తి జాతీయ జండా ఆవిష్కరించారు. స్థానిక లక్ష్మీడీలక్స్ కూడలిలోని ఎన్ఆర్‌కే అండ్ కేఎస్సార్ గుప్తా డిగ్రీ కళాశాల వేడుకల్లో చార్టర్స్ అకౌంటెంట్ రావూరి సుబ్బారావు జండా ఆవిష్కరించారు.

నర్సింగ్ కళాశాలల్లో రిపబ్లిక్ డే వేడుకలు

తెనాలి: స్థానిక సుల్తానాబాద్ లోని ఫ్లారెన్స్ నైటింగేల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్(జిఎన్ఎం), ప్రకాశం ఎంపిహెచ్డబ్ల్యూ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్ (ఏఎన్ఎం)లో ఆ విద్యాసంస్థల కరస్పాండెంట్ యనమల ఈశ్వర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ నళిని, పెర్సిస్ గోల్డ్, దేవవర్ధనరావు, రవి, చంద్రకాంత్, రామకష్ణ, సాయి, మానస పాల్గొన్నారు.

పొన్నూరు రూరల్ : మండల కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినవి. ముందుగా జాతిపిత గాంధీజీ , భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఒపీపీ భవనం పద్మలీల, ఎండిఒ మారుతి శేషమాంబ, ఎంఈఒ రుద్రపాటి శోభా చంద్, తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి:మహనీయుల త్యాగాలు మరువలేనివని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగరంలోని కార్పోరేషన్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, గంజి చిరంజీవిలు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. తొలుత జాతీయ జెండాను కమిషనర్ యు.శారదాదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పలువురు నగరపాలక సంస్థ కార్యాలయ అధికారులకు, సిబ్బందికి. ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు దుశ్శాలువాలు కప్పి సర్టిఫికెట్లు, మెమోంటోలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విశేషంగా ఆకట్టుకున్నారు. మంగళగిరి పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను, ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.

ఎపిఎస్‌పి6వ బెటాలియన్‌లో..

మంగళగిరి ఎపిఎస్పి ఆరవ బెటాలియన్‌లో గురువారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి కమాండెంట్ ఎస్ఎన్ వి.సుబ్బారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **చేనేత సొసైటీ ఆధ్వర్యంలో..** ఆప్కో చైర్మన్‌గా నూతనంగా నియమితులైన మంగళగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ గంజి చిరంజీవి గురువారం చేనేత సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వీవర్స్ కాలనీలోని దామర్ల రమాకాంతరావు విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకలో చిరంజీవి తొలత జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.

దుగ్గిరాల: మండల వ్యాప్తంగా గురువారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కే. మల్లేశ్వరి , ఎంపిడిఓ కుసుమ శ్రీదేవి, యార్డ్ సెక్రటరీ శ్రీనివాసరావు ,ఎస్సై శ్రీనివాసరెడ్డితో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జడ్పిటిసి మేకతోటి అరుణ, ఎంపిపి దానబోయిన సంతోష రూపవాణి మండల ఉపాధ్యక్షులు పసుపులేటి సాయి చైతన్య తదితరులు పాల్గొన్నారు. స్థానిక కంభంపాటి నారాయణ డిగ్రీ కళాశాలలో దోస్త్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు మిఠాయిలు పంచిపెట్టారు. స్థానిక రైలు పేటలోని బోసు బొమ్మ వద్ద టీ స్టాల్ యజమాని బుస ప్రసాద్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి జెండాను ఎగరవేశారు. **పెదనందిపాడు రూరల్:** గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక నంది పాఠశాల, పిఎఎస్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో గుంటూరు జిపిఆర్ హౌసింగ్ విశ్రాంత విజిలెన్స్ చైర్మన్ ఘంట పున్నారావు పాల్గొని మాట్లాడారు. జాతీయ జెండాల ఆవిష్కరణ అనంతరం ఎన్‌సిసి విద్యార్థుల వందన స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షులు విశ్రాంత విజిలెన్స్ ఎస్.పి కాళహస్తి సత్యనారాయణ విశ్రాంత ప్రిన్సిపాల్ శ్రీధర్, కోశాధికారి లావు ఆదిశేషయ్యలు పాల్గొన్నారు **ప్రత్తిపాడు :** మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మండల ప్రజా పరిషత్ అధికారి శ్రీ రమ్య పాల్గొన్నారు. ఎంపీపీ దాసరి అన్నమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సరోజినీ విద్యాలయం పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులు వేషధారణతో పాఠశాల దగ్గర నుంచి మండల పరిషత్ వరకు ర్యాలీ నిర్వహించి అధికారులకు గౌరవ వందనం చేశారు. అలాగే తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లీలా సంజీవ కుమారి ఆధ్వర్యంలో జెండా వందనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

మేడికొండూరు: మేడికొండూరులో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జి. కరుణకుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు. పోలీస్ స్టేషన్లో సీఐ అల్తాఫ్ హుస్సేన్, ఇంటెల్ హైస్కూల్లో డైరెక్టర్ డాక్టర్ కె జై కుమార్, బాసర కాన్సెప్ట్ స్కూల్లో ప్రిన్సిపల్ కొండపల్లి విల్సన్, వి హై స్కూల్ ప్రిన్సిపల్ ఎం అజయ్ కుమార్ జాతీయ జెండాలను ఎగరవేసి, అంబేద్కర్ మహాత్మా గాంధీ,ఇతర పటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. **మంగళగిరి రూరల్** :ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వేడుకలకు ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీ విశిష్ట అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.కళాశాల విద్యార్థి డాక్టర్ హర్ష గణతంత్ర దినోత్సవ విశిష్టతను తెలిపారు. **పెదనందిపాడు:** కాకుమాను మండల పరిధిలోని అప్పాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ జెండాను ప్రధాన ఉపాధ్యాయులు గేరా మోహనరావు ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా అప్పాపురం గ్రామ సర్పంచ్ పొందుగల ఆచారి పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఫిరంగిపురం: మండల ప్రజా పరిషత్ కార్యాలయం, బేతపూడి గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్లో నూ, మండలం పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ షేక్ షాహేలా నర్గీస్ సలీం పాల్గొని గణతంత్ర దినోత్సవం గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి డి కత్తి రేణమ్మ, ఎంపిడిఓ డి. అనురాధ, సిబ్బంది పాల్గొన్నారు అలాగే బేతపూడి జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులకు దేశభక్తి గీతాలు పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహి ంచి బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంల సర్పంచ్ జి.ఆదంబి ,ఎంపీటీసీ షేక్ ఖాసిం షహీద్, పాల్గొన్నారు. **తాడేపల్లి రూరల్:** ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హైస్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా జాతీయ జెండాను పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి. సుబ్బారావు ఆవిష్కరించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన చిత్రలేఖనం, మ్యాథమెటిక్స్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను గ్రామ నాయకులు జి.శ్రీనివాసరావులు పాల్గొన్నారు. **తాడేపల్లి**:స్థానిక వైసిపి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మహాలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మేకా అంజిరెడ్డి, స్థానిక సంస్థల రాష్ట్ర మాజీ అధ్యక్షులు డి.వేమారెడ్డి, యు.కల్యాణ్, ఎండి సద్దార్, ఎండి గోరేబాబు, ఆర్.ఎలీషా, పెద్దగాలయ్య పాల్గొన్నారు. **టిడిపికార్యాలయంలో..** స్థానిక టిడిపి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు పట్టణ టిడిపి అధ్యక్షులు వి.వెంకటరావు ఆధ్వర్యంలో జరిగాయి. డి.సుందర యాదవ్, డి.దాసు, కె.సాయిచంద్ పాల్గొన్నారు. **నేతాజీకి నివాళి**..గణతంత్ర దినోత్సవం సందర్భంగా బోసుబొమ్మ సెంటర్‌లోని నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. **ఎసీతానగరంలో..**సీతానగరం విజయకీలాద్రిలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అహోబిళ రామానుజ జీయర్ స్వామి పాల్గొన్నారు. **పిడబ్ల్యు వర్క్‌షాపు**..స్థానిక పిడబ్ల్యు వర్క్‌షాపులో డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.జాహ్నవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సిఐటియు నాయకులు ఆర్‌వి రాఘవయ్య, ఎఇలు కె.వీరయ్య, టి. శివనాగిరెడ్డి, బి.సంధ్య, ఎస్‌కె పర్వీన్, సీనియర్ అసిస్టెంట్ పి.పరమానందయ్య, డి.గౌరయ్య, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు. **తుళ్లూరు:**విట్ యూనివర్సిటీలో ఐటి, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ డిపార్ట్ మెంట్ స్పెషల్ సెక్రెటరీ బి సుందర్ బాలకృష్ణ పతాకావిష్కరణ చేశారు. పలు సేవలు అందించిన, విధి నిర్వహణలో ప్రాణాలు వదిలిన ఆర్‌టిసి డ్రైవర్లు, కండక్టర్లు,ఫైర్ మెన్లు, పోలీసులు 17 మంది కుటుంబ సభ్యులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్ వి కోటా రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎం. జగదీష్ చంద్ర, స్టూడెంట్స్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ నంబూరు అనుపమ పాల్గొన్నారు.

గుంటూరులోని పాటిబండ్ల సీతారామయ్య పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మేజర్ జనరల్ రమేష్‌బాబు

ప్రత్తిపాడులో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపిడిఒ శ్రీ రమ్య

వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్లో బహుమతలు సాధించిన విద్యార్థులు

తెనాలిలో జెండా ఆవిష్కరిస్తున్న యనమల ఈశ్వర్

దుర్గిరాలలో జెండాకు వందనం చేస్తున్న తహశీల్దార్

మేడికొండూరులో జెండా వందనం చేస్తున్న విద్యార్థులు

తుళ్లూరు విట్ యూనివర్సిటీ వేడుకల్లో అధ్యాపకులు

సిఎం సభా వేదిక స్థలం పరిశీలన

- 30న జగనన్న చేదోడు నాల్గో విడత ప్రారంభించనున్న ముఖ్యమంత్రి
- రామలింగేశ్వర స్వామి కొండ ఘాట్ రోడ్డు వద్ద సభా వేదిక
- మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజిని, కలెక్టర్ శివశంకర్

స్థల పరిశీలన చేస్తున్న మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజిని, కలెక్టర్ తదితరులు

ప్రజాశక్తి-వినుకొండ

జగనన్న చేదోడు పథకం నాలుగో విడత ఈ నెల 30వ తేదీన సీఎం చేతుల మీదుగా వినకొండలో ప్రారంభంకానున్న నేపథ్యంలో ఇక్కడికి సీఎం జగన్ రానున్నారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అం బటి రాంబాబు, మంత్రి విడదల రజిని, జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడులు గురువారం వినుకొండలో స్థల పరిశీలన చేశారు. మంత్రులు మాటా డుతూ సభా వేదిక వినుకొండ పట్టణం లోని వెల్లటూరు రోడ్డు రామలింగేశ్వర స్వామి కొండ ఘాట్ రోడ్డు వద్ద ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో హెలిప్యాడ్ స్థలం పరిశీలించినట్లు చెప్పారు. సీఎం పర్యటనకు సంబం ధించి జిల్లా అధికార యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సమయం తక్కువగా ఉండటం వలన యుద్ధ ప్రాతిపదికన సీఎం సభ ఏర్పాట్లు చేయడం జరుగుతోందన్నారు. ప్రజల సౌక ర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పి రవిశంకర్ రెడ్డి వివరించారు. తొలుత వినుకొండ మునిసిపల్ సమావేశ మందిరంలో జిల్లాలోని అధికారులు, నియోజకవర్గ వైసిపి నాయకులతో మంత్రి విడుదల రజిని, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడులు మీడియాను అను మతించకుండా సమావేశం నిర్వహించారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

ప్రజాశక్తి-మాచర్ల

పట్టణంలోని పలు వార్డులలో రూ.26 లక్షల విలువైన పనులకు గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామ క్రిష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. 15వ వార్డులో రూ.10లక్షల వ్యయంతో సిసి రహదారి, సైడ్ డ్రెయినేజీ నిర్మాణ పనులు, 16వ వార్డులో రూ 16 లక్షల వ్యయంతో సిసి రహదారి, సిసి డ్రెయినేజీ నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి భూమి పూజ చేసిన అనంతరం ఆయ న మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో రాజీ పడేది లేదన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను అందిస్తా మన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘు రామిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కోండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్, కౌన్సిలర్స్, నాయకులు అనంతరావమ్మ, చందు, చుండూరి రోశయ్య, పోలా శ్రీనివాసరావు, చిల్లంచర్ల సత్యనారాయణ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండలానికి సంచార పశు వైద్య వాహనం

ప్రజాశక్తి-ఈపూరు

డాక్టర్ వైఎస్ఆర్ సంచార పశువైద్య వాహనంతో పశు వులకు మరిన్ని ఆరోగ్య సేవలు అందుతాయని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు పి.శీనివాసమూర్తి అన్నారు. ఈపూరు, బొల్లాపల్లి మండలాల్లోని పశువులకు అత్యా ధునిక సదుపాయాలతో కూడిన పరికరాలు, మందులు ఏర్పాటు చేసిన నూతన సంచార పశువైద్య వాహనాన్ని మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ వాహనంలో వెటర్నరీ వైద్యులు, పారా వెటర్నరీ సిబ్బంది అందుబాటులో ఉంటారని, పశు పోషకులు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వైద్య సేవలు అవసరమైన వశుపోషకులు టోల్ ఫ్రీ నెంబర్ 1962 కు సమాచారమివ్వాలని సూచించారు.

దాచేపల్లి మున్సిపాలిటీ చైర్మన్‌కు సన్మానం

ప్రజాశక్తి-మాచవరం

దాచేపల్లి మున్సిపాలిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన మస్తాన్ బి ఖాదర్‌బాషాను మాచవరం మండల ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఘనంగా సన్మానించింది. ప్రధాన కార్యదర్శి షేక్ ఇబ్రహీం మాట్లాడుతూ గురజాల నియోజవర్గంలో కొత్తగా ఏర్పడ్డ దాచేపల్లి మున్సిపాలిటీలో ఒక ముస్లిం చైర్మన్ గా ఎన్నిక కావవ్వడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. రాజకీయంగా ముస్లింలకు ప్రాధాన్యత కల్పించే పార్టీలకు తమ మద్దతు ఉంటుందని అన్నారు కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ సభ్యులు షేక్ హుస్సేన్, ఎండి రఫి, ఉమర్, జానీ, బాజీ, సైదా పాల్గొన్నారు

ఉత్తమ సేవలకు అవార్డులు.. ప్రశంసా పత్రాలు

ప్రశంసాపత్రాలు అందుకున్న అధికారులు

ప్రజాశక్తి-యడ్లపాడు: విధి నిర్వహణలో మెరు గైన పనితీరు కనబరచిన యడ్లపాడు తహ శీల్దార్ నాంపల్లి నాగమల్లేశ్వరరావు, తుర్లపాడు సర్వే యర్ హుస్సేన్ కు రిపబ్లిక్ డే సందర్భంగా కలెక్టర్ శివ శంకర్ ప్రశంసపత్రాలు అందజేశారు.

రమణబాబుకు ఉత్తమ కమిషనర్ అవార్డు

ప్రజాశక్తి- మాచర్ల

మాచర్ల మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబుకు ఉత్తమ కమి షనర్ ఆవార్డు దక్కింది. ఈ మేరకు పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ చేతుల మీదుగా ఆయన ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. మాచర్ల మున్సిపాలిటిలో కమిషనర్‌గా ఆయన బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రజలతో సత్సంబంధాలు ఏర్పచుకుని ప్రజల సమస్యలను ఏప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల మన్న నలు అందుకున్నారు. క్లీన్ మాచర్ల-గ్రీన్ మాచర్ల అంటు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంతో స్కాచ్ సంస్థ చేపట్టిన పోటీలలో నామినేట్ అయి జాతీయ స్థాయిలో 88వ స్కాచ్ ఆర్డర్ ఆఫ్ మెరిట్, జిల్లా స్థాయిలో సింగల్ స్టార్ రేటింగ్ ఆవార్డును రమణబాబు అందు కున్నారు. ఓటర్ల జాబితాను ఆప్ డేట్ చేసే అంశంలో ఉత్తమ ప్రతిభ కనపర్చినందుకు 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించు కుని ఎన్నికల సంఘంచే ఉత్తమ అసిస్టెంట్ ఎలక్టోరల్ అధికారిగా అవార్డును జిల్లా రెవిన్యూ అధికారి చేతుల మీదుగా కమిషనర్ అందుకున్నారు. తనకు సహకారం అందించిన వారందరికి రమణ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

సామాజిక సేవలో..

ప్రజాశక్తి-పెదకూరపాడు

సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో విశేష సేవలం దించిన జన చైతన్య సమితి నిర్వా హకులు దాసరి విజయ్ బెన్ని బాబుకు జిల్లా కలెక్టర్ శివశంకర్ జిల్లా ఉత్తమ సేవ ప్రశంసాపత్రాన్ని అందించారు. నరసరావ పేటలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఈ ప్రశంసా పత్రా న్ని అందుకున్నారు. ఈ సం దర్భంగా గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

డాక్టర్ అమర్‌నాథ్‌కు సన్మానం

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

స్థానిక ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో ఆసుపత్రి అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉత్తమ సేవలు అందించిన పలువురిని ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ వెంకట్రావు ఆధ్వర్యంలో సత్క రిం చారు. ముందుగా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

అనం తరం విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన డాక్టర్ అమర్‌నాథ్‌ను ఘనంగా సత్కరిం చారు. బెస్ట్ స్టాఫ్ నర్స్ గా సుజాత మేరీ, ఫిజియ థెరపీ విభాగం నుండి జీవనజ్యోతికి ఉత్తమ ఉద్యోగి అవార్డులను ఆయన అందించారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభి వృద్ధి కమిటి డైరెక్టర్ల కొత్త రామకృష్ణ, డైరెక్టర్ డాక్టర్ రాజమోహన్‌రెడ్డి , ఆర్ఎంఒ శోభారాణి పాల్గొన్నారు.

ఉత్తమ జెఎల్ఎంగా శేషగిరి

ప్రజాశక్తి-ఈపూరు

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి నందుకు గాను మండల కేంద్రం ఈపూరు జేఎల్ఎం (గ్రేడ్-2) ఎం.శేషగిరి ప్రశంసాపత్రాన్ని, ఎగ్జి క్యూటివ్ ఇంజ నీర్ ఎస్ శ్రీని వాసరావు చేతుల మీదుగా అందుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా నరసరావుపేటలోని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమం లో ఈ ప్రశంసాపత్రాన్ని ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా శేషగిరి ని స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయ అధికారులు, లైన్ మెన్‌లు, జూనియర్ లైన్‌మెన్ లు అభినందించారు.

ఉత్తమ డాక్టర్ పురస్కారం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సివిల్ అసి స్టెంట్ సర్జన్ డాక్టర్ నేరెళ్ల మోజేష్ కుమార్, అసిస్టెంట్ డెంటిస్ట్ సర్జన్ డాక్టర్ బండ్ల భాగ్యమ్మలు ఉత్తమ డాక్టర్ పురస్కారాలను కలెక్టర్ శివశంకర్ చేతుల మీదుగా అందుకున్నారు. వైద్య,ఆరోగ్య శాఖలో ఉత్తమ సివిల్ సర్జన్, డెంటల్ అసిస్టెంట్ సర్జన్ లను వైద్య విధాన పరిషత్ తరపున ఈ పురస్కారాలకు వారిని ఎంపిక చేశారు. ఈ విషయాన్ని మోజస్ కుమార్ తెలిపారు.

అమరావతి ఆర్ఐకు అవార్డు

ప్రజాశక్తి-అమరావతి

పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ చేతుల మీదుగా అమరావతి మండలం ఆర్ఐ సూరేపల్లి రాజశేఖర్‌కు ఉత్తమ సేవా పుర స్కార అవార్డును అందు కున్నారు. అమ రావతి తహ శీల్దార్ కార్యాలయం లో ఆర్ఐగా ఆయన పనిచేస్తున్నారు.

ఒంగోలు జాతి పశువుల పెంపకానికి రైతులు ముందుకు రావాలి : మంత్రి రజిని

ప్రజాశక్తి- నరసరావుపేట

అంతరించి పోతున్న ఒంగోలు జాతి పశువుల పెంపకానికి రైతులు ముందుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట సత్తెనపల్లి రోడ్డులో గల జిల్లా క్రీడా ప్రాంగణంలో పల్నాడు రైతు సంబరాలలో భాగంగా ఈ నెల 22 నుండి జరుగుతున్న గోపిరెడ్డి వేంకటేశ్వర రెడ్డి మెమోరియల్ జాతీయ స్థాయి వృషభ రాజముల బల ప్రదర్శన పోటీలకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఆహ్వానం మేరకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ పోటీలకు రైతుల నుండి మంచి స్పందన లభిస్తుంద న్నారు. ఒంగోలు జాతి పశువుల పెంపకాన్ని రైతులు అభివద్ధి చేయాలని సూచించారు. గురువారం జరిగిన న్యూ కేటగిరి విభాగములో 17 జాతలు తలపడ్డాయి.

పేదలకు వైద్య సేవలు

ప్రజాశక్తి-నరసరావుపేట

ఇరవై మూడేళ్లుగా జాతీయ పర్వ దినాలలో ఏడాదికి 3 సార్లు వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయ మని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. స్థానిక కొండవీడు ఈ.ఎన్.టి హాస్పిటల్‌లో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ప్రారంభించారు. ముందుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా హాస్పిటల్ ప్రాంగణంలో జాతీయ జెం డాను ఎగుర వేశారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్ అధినేత డాక్టర్ కంజుల జగన్మోహన్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. వైద్య బందం డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ కష్ణం నాయుడు, కె శ్రీ వర్ష, ఆడియాలజిస్టులు డాక్టర్ భూలక్ష్మి, డాక్టర్ మణికంఠ, డాక్టర్ రవికుమార్ పాల్గొని శిబిరానికి వచ్చిన 190 మందికి పైగా ముక్కు చెవి గొంతు పరీక్షలతో పాటు బీపీ షుగర్ థైరాయిడ్ వ్యాధులకు కూడా ఉచితంగా పరీక్షలు నిర్వహించి రూ 1.20 లక్షలు విలువైన మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్లు అవసరమైన 30 మందికి ఉచితంగా చేయ నున్నట్లు డాక్టర్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు.

సాంబశివరావును సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ

సాంబశివరావుకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలి: స్తానిక బోస్‌రోడ్డులోని పెమ్మసాని థియేటర్ ప్రాంగణంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ఎన్టీఆర్ నటించిన చలన చిత్రం శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర చిత్రాన్ని ఉచింతంగా ప్రదర్శించారు. కళాకారుల సత్కార పండుగలో భాగంగా మృదంగ విధ్వాంసుడు బెజ్జంకి సాంబశివరావును ఉత్సవ కమిటీ సత్కరించింది. వి.సత్యనారాయణ,కె. శ్రీనివాసరావు, వి.ఆదినారాయణ, డి.సత్య నారాయణ, పి.సాంబశివ రావు, డిసూరయ్య,య.శ్రీని వాసరావు, పి.పోతురాజు, ఎస్.సాంబ శివరావు పాల్గొన్నారు.

నియామక పత్రాలను అందుకుంటున్న షేక్ హుస్సేన్

నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులుగా షేక్ హుస్సేన్

ప్రజాశక్తి - మంగళగిరి

నియోజకవర్గ మైనారిటీ విభాగ అధ్యక్షులుగా షేక్ హుస్సేన్, ఉపాధ్యక్షులుగా షేక్ జాకీర్ హుస్సేన్, పట్టణ జాయింట్ సెక్రటరీలుగా బాపనపల్లి దుర్గాప్రసాద్, అవ్వరు సుబ్బారావు, కలకోటి రాజేష్‌లను నియమితులయ్యారు. స్థానిక బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం కార్యాలయంలో గురువారం ఈ మేరకు నియమాక పత్రాలను బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్నం నాగబాబు, జిల్లా కో-ఆర్డినేటర్ కాగితాల స్వాతి గౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వాకా మాధవరావు, నియోజకవర్గం జాయింట్ సెక్రెటరీ నియోజకవర్గ యువజన అధ్యక్షులు ఆలా శివాజీ, మంగళగిరి పట్టణ గౌరవాధ్యక్షురాలు గోలి కస్తూరి పాల్గొన్నారు.

కార్పొరేట్ తరహా వైద్యమందిచడమే లక్ష్యం

ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి విడదల రజని

ప్రజాశక్తి-తెనాలి

పేదలకు కార్పొరేట్ తరహా వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని,వైద్య రంగంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని అన్నారు. స్థానిక సుల్తానాబాద్‌లో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్ర భవనాన్ని ఆమె గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శవకుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలను ప్రభుత్వం బలోపేతం చేస్తోందన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నే రీతిలో అన్ని సౌకర్యాలను కల్పిస్తోందన్నారు.. పట్టణ ఆరోగ్య కేంద్రాలను విస్తరింపచేసి, పేదలకు వైద్యాన్ని మరింత చేరువ చేస్తోందన్నారు. ముఖ్యంగా ఫ్యామిలీ డాక్టర్ పేరుతో ఇంటి ముంగిటే వైద్యసేవలందిస్తోందన్నారు. వైద్యలు కొరత లేకుండా ఎప్పటికప్పుడు వైధ్యులు, సిబ్బంది నియామక ప్రక్రియ కొనసాగుతోందన్నారు., ప్రభుత్వ వైద్యశాలల్లో అందే సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాన్ని రూ.1.10కోట్ల వ్యయంతో నిర్మించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.80లక్షలు భరిస్తే, రూ.30లక్షలు మున్సిపల్ నిధులతో భవన నిర్మాణం జరిగిందన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్దితో కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు, మున్సిపల్ ఆరోగ్యాధికారిణి డాక్టర్ కె.హెచ్ నిర్మల, ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ గుంటూరు కోటేవ్వరరావు, నాయకులు మేకల రవికుమార్, కాళిదాసు వెంకటేవ్వరరావు, కాకి దేవసహాయం, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్య బృందం పాల్గొన్నారు.

కెవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

కెవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ నూతన కార్యలయం గురువారం ప్రారంభించారు. గణతంత్ర దినోత్సవేడుకల్లో భాగంగా మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కెవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కాట్రగడ్డ విజయ్, పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్, కార్యదర్శి గుడివాడ పవన్, హాకింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నూరు బాషా అల్లాబక్షు , దివ్యాంగుల నాయకులు మురుగుల సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

రాయల్ బ్యాంకెట్స్, ఫంక్షన్ హాల్స్ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నగరం ఆటో నగర్‌లో నూతనంగా నిర్మించిన రాయల్ బ్యాంకెట్స్, ఫంక్షన్ హాల్స్‌ను గురువారం ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతురావు మాట్లాడుతూ మంగళగిరి పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలను నాగేశ్వరావు చేశారని అన్నారు. మంగళగిరి పట్టణ ప్రజలకు సుపరిచితులేనని తెలిపారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ అత్యంత వేగంగా అబివృద్ధి చెందుతున్న మంగళగిరి నగరంలో అధునాతన సౌకర్యాలతో ఇటువంటి ఫంక్షన్ హాల్స్‌ను ఏర్పాటు చేసిన నన్నపనేని నాగేశ్వరరావు ముందు చూపు అభినందనీయమని అన్నారు. మంగళగిరి పరిసర ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా ఫంక్షన్ హాల్స్‌ను ఆధునిక వసతులతో ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరమని అన్నారు. మంగళగిరి ట్రయాంగిల్ ఆకారంలో అభివృద్ధి అవుతుందని తెలిపారు. రాయల్ బ్యాంకెట్స్ ఫంక్షన్ హాల్ ప్రొప్రైటర్ నన్నపనేని నాగేశ్వరావు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి

ఏకలవ్యుని విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కళ్ల రాజశేఖర్‌రెడ్డి

ఏకలవ్య విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-తాడేపల్లి

రాజధానిలోని పెనుమాకలోని ఎస్టీ కాలనీలో గురువారం ఏకలవ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. విగ్రహ దాత కళ్లం రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నిబద్ధతకు మారుపేరుగా ఏకలవ్యుడు నిలుస్తాడని కొనియాడారు. చరిత్ర పుటల్లో ఆయన చిరంజీవిగా ఉంటారని కొనియాడారు. కార్యక్రమంలో కె.శంకర్‌రెడ్డి, పి.వీరేంద్రనాథ్, కె.శివగోవిందరెడ్డి, జాన్ ప్రకాశ్, నాగార్జున, వి.కిశోర్, కె.శాతనురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాంధీజి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

అంబేద్కర్ ఫొటో లేకుండానే గణతంత్ర వేడుకలు!

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నగరపాలక సంస్థ కార్యాలయంలో అంబేద్కర్ ఫోటో లేకుండానే గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే),ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, కమిషనర్ యు .శారదా దేవి హాజరయ్యారు. కమిషనర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేశారు. అయితే భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తేదీ జనవరి 26న జరుపుకునే గణతంత్ర దినోత్సవ వేడుకలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఫోటో లేకపోవటం గమనార్హం.

పురస్కారం అందుకుంటున్న తెనాలి సబ్ కలెక్టర్

పురస్కారం అందుకుంటున్న కానిస్టెబుల్ ఎస్. పెద్దయ్య

పురస్కారం అందుకుంటున్న మంగళగిరి కమిషనర్

పురస్కారం అందుకుంటున్న మంగళగిరి తహశీల్దార్

పురస్కారం అందుకుంటున్న పెదనందిపాడు తహశీల్దార్

పురస్కారం అందుకుంటున్న పొన్నూరు అధికారి వై. హరిహరనాద్

పురస్కారం అందుకుంటున్న ఫిరంగిపురం తహశీల్దార్

ఉత్తమ ప్రతిభకు పురస్కారాలు

ప్రజాశక్తి-తెనాలి: సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఉత్తమ సేవా పురస్కారాన్ని దక్కించుకున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గుంటూరులో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి నుంచి సబ్ కలెక్టర్ ఉత్తమ సేవా పురస్కారాన్ని, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో ఉత్తమ సేవలందించినందుకు ప్రభుత్వం అందించే పురస్కారాలకు ఎక్సైజ్ కానిస్టేబుల్ ఎస్.పెద్దయ్య ఎంపికయ్యారు. తాడేపల్లిలోని ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎక్సైజ్ శాఖ కమిషనర్ వివేక్ యాదవ్ నుంచి పెద్దయ్య ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సహ సిబ్బంది పెద్దయ్యను అభినందించారు.

మంగళగిరి: మంగళగిరి తహశీల్దార్ జివి రామప్రసాద్‌కు గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డును అందుకున్నారు. కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవటం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ ఇంజనీర్‌గా పనిచేసిన డిఈ కృష్ణారెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సాంబశివరావులకు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి గురువారం ప్రశంసా పత్రాలను అందజేశారు.

కమిషనర్‌కు ప్రశంసా పత్రం అందజేత

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జేసీ రాజకుమారి చేతులు మీదుగా ప్రశంసాపత్రం మంగళగిరి కార్పొరేషన్ కమిషనర్ యు.శారదా దేవి అందుకున్నారు. కార్పొరేషన్ అధికారులు శారదా దేవికి పలువురు అభినందనలు తెలియజేశారు. **ఫిరంగిపురం :** ఫిరంగిపురం మండల తహశీల్దార్ డి.పద్మనాభుడికి గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి , జాయింట్ కలెక్టర్ జి. రాజకుమారి చేతుల మీదుగా బెస్ట్ తహశీల్దార్,తాడికొండ నియోజకవర్గ ఎలక్షన్ బెస్ట్ ఏ ఈఆర్ఓ అవార్డులు అందుకున్నారు. **పెదనందిపాడు:** గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వేడుకలలో పెదనందిపాడు మండల తహసిల్దార్ షేక్ మహబూబ్ సుభానికి ఏఈఆర్ఓ అవార్డును జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మండలంలోని అధికారులు, ప్రముఖులు తహశీల్దార్ కు అభినందనలు తెలియజేశారు.

పురస్కారం అందుకుంటున్న నడింపాలెం పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాజా వలి

పురస్కారం అందుకుంటున్న క్లాప్ మిత్ర రోజా ప్రకాష్

గుంటూరు భాష్యం మెయిన్ బ్రాంచ్‌లో వివిధ వేషధారణలో చిన్నారులు

పొన్నూరు రూరల్ : గణతంత్ర దినోత్సవ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి వై. హరి హారనాథ్, పొన్నూరు తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్నాద్ డిప్యూటీ తహశీల్దార్ (ఎన్నికలు) పొన్నూరు సి.వి.యల్. ఫణి కుమార్, పొన్నూరు మున్సిపల్ కమిషనర్ యన్. రాధలకు, స్పెషల్ సమ్మరీ రివిజన్ 2023కు సంబంధించి, క్లైమ్‌ల పరిష్కారంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రతిభా పురస్కరాలు కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.

పొన్నూరు వ్యవసాయ సహాయ సంచాలకులు సిహెచ్. తిరుమల దేవి,కార్యాలయపు సిబ్బంది జి. రాజశేఖర్ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. పొన్నూరు మండలం ములుకుదురు గ్రామ వ్యవసాయ సహాయకులుగా పనిచేస్తున్న డి. సుబ్బారావు రాష్ట్రస్థాయిలో ఉత్తమ సేవా పురస్కారాన్ని, జిల్లా స్థాయిలో ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. **ప్రత్తిపాడు:** మండల పరిదిలోని నడింపాలెం పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాజావలి గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలలో గుంటూరు జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. అలాగే స్వచ్ఛ సంకల్పం శకటం పై నడింపాలెం క్లాప్ మిత్రలు స్కిప్ట్ వేశారు. ఇందులో గృహిణి గా క్లాప్ మిత్ర రోజా ప్రకాష్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ సంకల్పం శకటంకు మొదటి బాహుమతి వచ్చింది.

గుంటూరు : నేడు విద్యార్థులు జాతి గర్వించదగ్గ ఉత్తమ పౌరులుగా ఎదగాలని రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ఏఓ ఆచారి అన్నారు. భాష్యం మెయిన్ క్యాంపస్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆయన జెండా ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమంలో మెయిన్‌క్యాంపస్ ప్రిన్సిపాల్ కిషోర్ ,జడ్ఇఓ శివ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జెండా వందనం చేస్తున్న కమిషనర్, మేయర్ తదితరులు

సమిష్టి కృషితో నగరాభివృద్ధి

గణతంత్ర దినోత్సవంలో నగర కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగం భారత దేశ రాజ్యాంగమేనని, భారత పౌరులు రాజ్యాంగంలోని హక్కులతో పాటు భాధ్యతలను కూడా తెలుసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, ఎన్.టి.ఆర్ మున్సిపల్ స్టేడియంలో కమిషనర్ జాతీయ జెండా ఎగురవేసి, మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్యేలు మహ్మద్ ముస్తఫా, మద్దాలి గిరిధర్ కలిసి ఎన్‌సిసి కేడెట్‌ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. పారిశుధ్య విభాగం ద్వారా స్వచ్ఛ నగరం కోసం 2 వేల మంది పారిశుధ్య కార్మికులు, కార్యదర్శులు, అధికారులు తెల్లవారు జామున 5 గంటల నుండే పారిశుధ్య పనులు చేపడుతున్నారని, ఫలితంగా సిటిజన్ పర్సెప్షన్ సర్వేలో రాష్ట్రంలో తొలి స్థానంలో నిలిచామని చెప్పారు. మేయర్ మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా దేశ ప్రజలకు హక్కులను కల్పించిన భారత రాజ్యాంగం అమలు ప్రతి ఒక్కరికీ ముఖ్యమైన రోజు అని అన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.రోజ, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకటకృష్ణయ్య, ఎస్ఇ భాస్కర్, సిటి ప్లానర్ మూర్తి పాల్గొన్నారు. విధుల్లో ప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందచేశారు.

ఘనంగా వివా ది స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-తెనాలి

క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనల్లో విద్యార్థులంతా పాల్గొనటం గొప్పవిషయమని భారత రక్షణ దళం మాజీ కల్నల్ వేసంగి పున్నారావు అన్నారు. నంబూరులోని వివా ది స్కూల్ ఏడవ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత వివా వివిఐటి విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న కల్నల్ వేసంగి పున్నారావు వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు క్రీడా, సాంస్కృతిక పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక, శాస్త్రీయ, ఆధునిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సందేశాత్మక నాటిక 'మానవత్వం కావాలి' ప్రదర్శన ఆహుతలను మంత్రముగ్దులను చేసింది. విద్యార్థుల సృజనాత్మకతను ప్రతిబింబించే రీతిలో సైన్స్ ఎగ్జిబిషన్, చిత్రకళలు వార్షికోత్సవానికి కొత్త శోభనిచ్చాయి. వార్షిక నివేదికను సభలో ప్రిన్సిపల్ సిహెచ్ సరళ వినిపించారు. కల్నల్ పున్నారావు మాట్లాడుతూ ప్రతి ఈవెంట్‌లోనూ విద్యార్థుల సమిష్టి భాగస్వామం ఎంతో ఆకట్టుకుందన్నారు. క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనలను ప్రశంసించారు. విద్యార్థులను బహుముఖ ప్రజ్ఞావంతులుగా తీర్చిదిద్దేలా పాఠశాల నిర్వహణ ఉందని కితాబిచ్చారు. విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులను క్రీడా, సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగస్వాములను చేయటంతో పాటు తల్లిదండ్రులను, గురువులను గౌరవించే క్రమశిక్షణ నేర్పుతున్నామన్నారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతకు పదును పెట్టేందుకే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వివిఐటి ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, వివా డైరెక్టర్ లెఫ్టినెంట్ కమాండర్ కెఎస్ రావు, ఐబి ప్రోగ్రాం సంధానకర్త కె.మాధవి, సిబిఎస్ఇ సంధానకర్త జ్యోతి మెటిల్డా, ఉపాధ్యాయులు, వివిఐటి అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సాంస్కృతిక ప్రదర్శనల్లో విద్యార్థులు

వార్షికోత్సవ వేడుకల్లో కల్నల్ పున్నారావు, ఛైర్మన్ విద్యాసాగర్

ఘనంగా గణతంత్ర దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు నగరంలో పలు విద్యా సంస్థలు, సంఘాల కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాలను ఎగురవేసి, స్వాతంత్ర్యోదమ నాయకులను, వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు.

జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో జెండాను జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజి పార్థసారధి జెండా ఆవిష్కరించారు. న్యాయమూర్తు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ కార్యాలయంలో జెండాను సిఇఒ డాక్టర్ జి.శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించగా జెడ్‌పి చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా మాట్లాడారు. డిప్యూటీ సిఇఒ వి.సుజాత, అకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాసరావు, వైసిపి నాయకులు కత్తెర సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఎపిఎన్‌జిఒ హోంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి.శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ నాగూర్ షరీఫ్, జిల్లా కార్యదర్శి ఎస్.సతీష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు డిడి నాయక్, సంయుక్త కార్యదర్శి ఎ.శ్యాంసుందర్ శ్రీనివాస్, కెఎన్ సుకుమార్ పాల్గొన్నారు.

ఉర్దూ డిఐ కార్యాలయంలో జెండాను ఉర్దూ డిఐ ఖాసిం ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు అతహరున్నీసా, రాబియాబస్రి, హబీబున్నీసా, హసన్‌బేగ్, సిబ్బంది కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, రామయ్య పాల్గొన్నారు.

ఎసిఎంఇ స్కూల్ మెయిన్ క్యాంపస్‌లో గణతంత్ర దినత్సోవ వేడుకల్లో విద్యార్థులు వివిధ రాష్ట్రాల వేషధారణలు, ఆహారపు అలవాట్లు, సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల యాజమాన్యం సౌగంధ్ కృష్ణ, దీప్తి నందమూర్తి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లోని **ఎంవిఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ స్కూల్లో** గణతంత్ర దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. జెండాను కరస్పాండెంట్ ఎల్.ఎస్.భారవి ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ ఎన్.తాండవకృష్ణ మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఆర్‌విఆర్ అండ్ జెసి కాలేజీలో జెండాను గుంటూరు రైల్వే డివిజన్ మేనేజర్ ఎం.రామకృష్ణ ఆవిష్కరించారు. కాలేజీ అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశం పురోభివృద్ధి సాధించేందుకు విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని అన్నారు. సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ కొండబోలు కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర పాల్గొన్నారు.

హిందూ ఫార్మసీ కాలేజీలో జెండాను కల్నల్ పాలేటి రాంబాబు ఆవిష్కరించి ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం,సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు, రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.గోవిందరాజన్, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య ప్రసంగించారు.

గోరంట్లలోని **సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో** నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ డాక్టర్ సిస్టర్ ఫాతిమారాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

సుమేధా హైస్కూల్లో జెండాను 28వ డివిజన్ కార్పొరేటర్ పడాల సుబ్బారెడ్డి, భారత వికాస్ పరిషత్ రాజశేఖర్ ఆవిష్కరించారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అంద చేశారు. డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడారు.

కెఎల్‌పి పబ్లిక్ స్కూల్ వేడుకల్లో పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ఏఒ వెంకటరావు, రత్నగిరిబాబు, పాఠశాల ప్రిన్సిపాల్ వై.రధినీచౌదరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవాతు ఆకట్టుకుంది. విద్యార్థులు దేశభక్తి గేయాలు ఆలపించి నృత్యాలు ప్రదర్శించారు.

కన్న ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో జెండాను విద్యా సంస్థల అధినేత కన్న మాస్టారు ఆవిష్కరించారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన త్యాగమూర్తులను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో జెండాను ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు ఆవిష్కరించి ఎన్‌సిసి కేడెట్ల గౌరవ వందనం స్వీకరించారు. కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రెటరీ కోయి శేఖర్, డైరెక్టర్ డాక్టర్ .కె.హరిబాబు ప్రసంగించారు. విద్యార్థులకు బహుముఖ పోటీలు నిర్వహించి, బహుమతులు అందచేశారు.

విజ్ఞాన్ విశ్వవిద్యాలయం, విజ్ఞాన్ జూనియర్ కళాశాలల్లో గురువారం గణతంత్ర దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కమిషనర్ అప్పీల్స్ డాక్టర్ పి.లక్ష్మీనరసింహం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజ్ఞాన్స్ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో జనచైతన్య వేదిక అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి, వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ ప్రసంగించారు. విజ్ఞాన్ నిరుల మహిళ ఇంజినీరింగ్ కాలేజీ వేడుకల్లో హైకోర్టు రిటైర్ జడ్జి డాక్టర్ కేవి విజయ్ కుమార్ జెండా వందనం చేశారు. విజ్ఞాన్స్ వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడారు.

టిజెపిఎస్ కాలేజీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.